# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 16.08.2025 | 24 క్యారెట్లు 10,123.00 | కిలో వెండి 1,26,200 | 27 °C | సంపుటి:3 | సంచిక:228

www.vishalabharati.com


## బీజేపీలోకి మరో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే?



- తెలంగాణలో బీఆర్ఎస్ నేతలు కొందరు పార్టీని వీడుతున్నారు
- కొద్దిరోజుల క్రితమే మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీఆర్ఎస్‌కు రాజీనామా
- తాండారు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పార్టీ మారుతున్నట్లు వార్తలు చక్కర్లు
- నేపథ్యంలో అమెరికా నుంచి రోహిత్ రెడ్డి ఈ వార్తలపై స్పందించారు
- పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలను ఖండిస్తున్నా అన్నారు
- బాలరాజును నేనే బీజేపీలోకి పంపినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదన్నారు
- సొంతలాభం ముఖ్యం కాదని, తాండూరు అభివృద్ధి ముఖ్యమని తెలిపారు

2లో





**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గోల్కొండ కోటపై జాతీయ జెండాను ఎగురవేశారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్: సీఎం

- సీఎం రేవంత్ రెడ్డి గోల్కొండ కోటపై జాతీయ జెండాను ఎగురవేశారు
- భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు
- మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు
- స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు
- ప్రపంచ నగరాలతో పోటీ పడుతున్న తెలంగాణ రాష్ట్రం
- ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలతో సాగుతోందన్నారు
- అహింసా పద్ధతిలో మహా సంగ్రామాన్ని గెలిచాము
- సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే ఉందన్నారు

2లో




## హైదరాబాద్‌లో లవ్ జీహాద్




## పోరాటాల పురిటిగడ్డ నా నల్గొండ



## కేసీఆర్‌తో కవిత భేటీ..
# కేటీఆర్‌కి పిలుపు

- రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి
- కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ల అంశంతో బలం పెంచుకునే ప్రయత్నం
- బీజేపీ ఇతర పార్టీల నుంచి చేరికల విషయంలో ఫోకస్ పెట్టింది
- బీఆర్ఎస్ కొత్త వ్యూహాలతో తమ బలం తగ్గలేదని నిరూపించుకునే ప్రయత్నం

2లో



## 51 మంది అమ్మాయిలతో తైతక్కలు

- రంగారెడ్డి జిల్లాలో ఓ ఫామ్ హౌస్‌లో విదేశీయులు పార్టీ చేసుకున్నారు
- పోలీసులు నిర్వహించిన దాడుల్లో విదేశీయులు అడ్డంగా దొరికిపోయారు
- అనుమతిలేని పార్టీలు చేసుకుంటూ పోలీసులకు చిక్కారు
- కెన్యా దేశాలకు చెందిన 51 మందిని అదుపులోకి తీసుకున్నారు
- చాలా మంది డ్రగ్స్, గంజాయి సేవించినట్లు పోలీసులకు సమాచారం
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజేంద్ర నగర్ డీసీపీ శ్రీనివాస్ స్పష్టం
- పట్టుబడిన 51 మందిలో 12 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలుస్తోంది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలో విదేశీయులు పార్టీ చేసుకున్నారు. జిల్లాలోని మొయినాబాద్ మండలం బాకారంలోని ఓ ఫామ్ హౌస్‌లో పోలీసులు నిర్వహించిన దాడుల్లో విదేశీయులు అడ్డంగా దొరికిపోయారు. అనుమతిలేని పార్టీలు చేసుకుంటూ పోలీసులకు చిక్కారు. ఈ ఫామ్ హౌస్‌లో ఉగాండాతో పాటు కెన్యా దేశాలకు చెందిన 51 మందిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

అయితే ఆ ఫామ్ హౌస్‌లో అనుమతిలేని పార్టీ జరుగుతున్నట్లు తెలుసుకున్న పోలీసులు అధికారులు అక్కడికి వెళ్లినట్లు సమాచారం. అక్కడ పరిస్థితులు అనుమానంగా అనిపించి దాడి చేయగా వారిలో చాలా మంది డ్రగ్స్, గంజాయి సేవించినట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో అక్కడున్న వారందరినీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. దీనిపై కేసు నమోదు

... మిగతా 2 లో




vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక





# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్: సీఎం రేవంత్

దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రపంచ నగరాలతో పోటీ పడే నిర్ణయాలతో తెలంగాణను ముందుకు తీసుకువెళుతున్నామని అన్నారు. అహింసా పద్ధతిలో మహా సంగ్రామాన్ని గెలిచామన్న సీఎం, స్వాతంత్ర్య పోరాటంలో ప్రపంచానికి సరికొత్త మార్గం చూపించామని పేర్కొన్నారు.

1947 ఆగస్టు 15న మాజీ ప్రధాని నెహ్రూ చేసిన ప్రసంగం దేశం మొత్తాన్ని ఏకం చేసిందని, దేశ భవిష్యత్ మనల్ని పిలుస్తోందని నెహ్రూ చేసిన ప్రసంగం చిరస్మరణీయం అని గుర్తు చేశారు. మహనీయుల స్ఫూర్తితో తెలంగాణను అగ్రపథంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నేడు ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నామని, ఆనాడు పెద్దలు వేసిన పునాదులతోనే నేడు దేశం సుసంపన్నంగా ఉందని ఆకాంక్షించారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలతో సాగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మరోవైపు పేదల సంక్షేమంలో సరికొత్త చరిత్ర రాస్తున్నామని, సంక్షేమానికి కేరాఫ్ అంటే కాంగ్రెస్ పాలన అని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నామని, సన్నబియ్యం పథకం కేవలం ఆకలితీర్చే పథకం కాదని పేర్కొన్నారు. సన్నబియ్యం పథకం పేదల ఆత్మగౌరవానికి ప్రతీక అని రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజాప్రభుత్వం వచ్చాకే పేదల సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్న సీఎం రేషన్ షాపులు పేదవాడి ఆకలి తీర్చే భరోసా కేంద్రాలుగా మారాయని తెలిపారు.

గతేడాది ఆగస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీకి శ్రీకారం చుట్టామని, రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని సగర్వంగా నిలబడ్డామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విత్తనాలు వేసేనాటికే రైతుల ఖాతాల్లో రైతుభరోసా ఇచ్చామని, పరిమితులు లేకుండా 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేశామని తెలిపారు. రైతు పండించిన చివరిగింజ వరకు ధాన్యం సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో 78 లక్షల వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్న సీఎం ప్రభుత్వం అండగా నిలవడంతో రైతులు రాష్ట్రాన్ని అన్నపూర్ణగా నిలిపారని తెలిపారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్కనీరు రాకపోయినా ధాన్యం దిగుబడిలో రికార్డు సాధించామని సగర్వంగా చెప్పారు. శ్రీశైలం,



నాగార్జునసాగర్, శ్రీరామ్‌సాగర్, కోయిల్‌సాగర్‌తో వరి పండిస్తున్నట్లు తెలిపారు. పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతో నెరవేరుస్తున్నామని, గత ప్రభుత్వం పదేళ్లపాటు వారికి సొంతింటి కలను దూరం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నట్లు తెలిపారు. మధ్యవర్తులు లేకుండా పేదరికమే ప్రామాణికంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని అన్నారు.

సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే ఉందని, సామాజిక కుల, ఆర్థిక, రాజకీయ, విద్య సర్వేను ఒక యజ్ఞంలా చేశామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సామాజిక సర్వే చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చేశామని, మార్చి 2న బిల్లులు తెచ్చామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ బిల్లులను త్వరగా ఆమోదించాలని గోల్కొండ కోటపై నుంచి మరోసారి విజ్ఞప్తి చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్న రేవంత్ రెడ్డి, మన వాటా సాధించే వరకు ఎవరి బెదిరింపులకు లొంగేది లేదని అన్నారు. మన భూములు సస్యశ్యామలం అయ్యాకే మరొకరి నీళ్ల గురించి ఆలోచిస్తామని, నెహ్రూ నిర్మించిన సాగర్, శ్రీశైలం, శ్రీరామ్‌సాగర్‌తోనే మనకు నీళ్లు అందుతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లను గోదావరిలో పోసిందని దుయ్యబట్టారు. రూ.లక్ష కోట్లు వృథా చేసి ఇప్పుడు మళ్లీ సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరి, కృష్ణా జలాల్లో మన వాటాను వదులుకోవటం అనేది జరగదని తేల్చి చెప్పారు.

## పోరాటాల పురిటిగడ్డ నా నల్గొండ

- నల్గొండ అంటే నీతి, నిజాయితీ, నిబద్ధతకు ప్రతీక అన్నారు
- ధీరత్వం, శూరత్వం, తెగింపు, త్యాగాల పుట్టినిల్లు ఈ గడ్డ
- ఈ ప్రాంత ప్రజలు నన్ను ఎప్పుడూ ఆశీర్వదిస్తూనే ఉన్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ సోషల్ మీడియా వేదికగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ పెట్టారు. "నల్లగొండ అంటే పేరు కాదు.. న్యాయమైన పోరాటానికి.. ధర్మం కోసం నిలబడే ధైర్యానికి.. సత్యం కోసం పిడికిలెత్తే తెగింపునకు.. నీతికి, నిజాయితీకి, నిబద్ధతకు.. అన్యాయంపై తిరగబడే పోరాటానికి ప్రతీక. ధీరత్వం, శూరత్వం, తెగింపు, త్యాగాల పుట్టినిల్లు ఈ గడ్డ. నల్గొండ స్ఫూర్తిని, పోరాటాన్ని అణువణువూ పునికిపుచ్చుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం నాడు మంత్రి పదవి వదిలి క్లాక్ టవర్ దగ్గర ఆమరణ నిరాహారదీక్షకు కూర్చుంటే వీరతిలకం దిద్ది పోరు చేయిబిడ్డ అని హారతి పట్టి వెన్నంటే నిలిచిన ఆ ఉద్వేగ భరిత క్షణాలు నా మదిలో మెదులుతూనే ఉంటాయి. ఎన్నటి రుణబంధమో కానీ ఈ ప్రాంత ప్రజలు నన్ను ఎప్పుడూ ఆశీర్వదిస్తూ నా వెన్నంటే నడుస్తున్న మీకు నేను ఏమిచ్చినా ఎంత చేసినా తక్కువే.. మీ పాదాలకు ప్రణమిల్లుతూ నమస్కరిస్తున్నా. పుట్టుక నీది.. చావు నీది.. బతుకంతా దేశానిది అని చెప్పిన కాళోజి మాటలు నాలో ఎప్పుడు స్ఫూర్తిని నింపుతూనే ఉంటాయి' అని కోమటిరెడ్డి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ద్వారా స్త్రీ నిధి కింద రూ. 349 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను మహిళా సంఘాలకు అందజేశారు. ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు రూ. 3.80 కోట్ల రుణాల చెక్కులను పంపిణీ చేశారు. పరిశ్రమల శాఖ కింద టీ ప్రైడ్ ద్వారా నలుగురికి రూ.1.48 కోట్ల చెక్కులు, మెప్మా కింద రూ.12.98 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను అందజేశారు. అలాగే శకటాల ప్రదర్శనను నిర్వహించారు.

పరిశ్రమల శాఖ కింద టీ ప్రైడ్ ద్వారా నలుగురికి రూ.1.48 కోట్ల చెక్కులు, మెప్మా కింద రూ.12.98 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను అందజేశారు. అలాగే శకటాల ప్రదర్శనను నిర్వహించారు.

ఇండిపెండెన్స్ డే సందర్భంగా వివిధ శాఖల అభివృద్ధిని ప్రతిబింబించేలా 12 స్టాల్స్ ఏర్పాటు చేశారు. పలు పాఠశాలల విద్యార్థులు అందించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఇండిపెండెన్స్ డే సందర్భంగా వివిధ శాఖల అభివృద్ధిని ప్రతిబింబించేలా 12 స్టాల్స్ ఏర్పాటు చేశారు. పలు పాఠశాలల విద్యార్థులు అందించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

కార్యక్రమంలో నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, శంకర్ నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాజీ ప్రజాప్రతినిధులు ఇతరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ తో కవిత భేటీ.. కేటీఆర్‌కి పిలుపు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ల అంశంతో రాజకీయంగా బలం పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. బీజేపీ ఇతర పార్టీల నుంచి చేరికల విషయంలో ఫోకస్ పెట్టింది. బీఆర్ఎస్ కొత్త వ్యూహాలతో తమ బలం తగ్గలేదని నిరూపించుకునే ప్రయత్నం చేస్తోంది. త్వరలో జూబ్లీహిల్స్ బై పోల్.. స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. కాగా, కొంత కాలంగా గులాబీ పార్టీలో రాజకీయ చర్చకు కారణమైన కవిత తన తండ్రి కేసీఆర్ ను కలిసేందుకు ఫాం హౌస్ కు వెళ్తున్నారు. ఈ సమయంలోనే కేసీఆర్ నుంచి పార్టీ ముఖ్య నేతలకు పిలుపు రావటం ఆసక్తి కరంగా మారుతోంది.

**కీలక పరిణామం...**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తిరిగి పార్టీ బలోపేతం.. కాంగ్రెస్, బీజేపీలకు ధీటుగా వ్యూహాల అమలు పైన ఫోకస్ చేసారు. అందులో భాగంగా తరచూ పార్టీ నేతలతో సమావేశం అవుతన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సుప్రీంకోర్టు మూడు నెలల గడవులోగా నిర్ణయం తీసుకోవాలి అని ఆదేశించటంతో, ఇక.. ఇప్పుడు పార్టీ మారిన ఎమ్మెల్సీల విషయంలోనూ న్యాయ పోరాటం చేయాలని డిసైడ్ అయ్యారు. కాగా.. కొంత కాలంగా గులాబీ పార్టీలో రాజకీయంగా చర్చకు కారణంగా నిలిచిన ఎమ్మెల్సీ కవిత ఇప్పుడు తన తండ్రి కేసీఆర్ ను కలిసేందుకు సిద్దమయ్యారు. కాగా, అటు కేసీఆర్ ఫాం హౌస్ కు రావాలని కేటీఆర్, హరీష్ తో సహా పార్టీ ముఖ్య నేతలకు సమాచారం పంపారు. వారితో కీలక భేటీ నిర్వహించనున్నారు.

**కేసీఆర్ తో కవిత భేటీ...**

కేసీఆర్ తో కవిత భేటీ కానున్నారు. తన కుమారుడిని కాలేజీలో చేర్పించేందుకు కవిత అమెరికా వెళ్తున్నారు. 15 రోజుల పాటు అమెరికాలోనే ఉండనున్నారు. తన కుమారుడికి కేసీఆర్ ఆశీర్వాదం కోసం మధ్యాహ్నం ఫామ్ హౌస్ కు కవిత వెళ్తున్నారు. కవిత చిన్న కుమారుడు ఆర్యను గ్రాడ్యుయేషన్ లో చేర్పించేందుకు అమెరికాకు వెళ్తున్నారు. శనివారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి అమెరికాకు ప్రయాణం కానున్నారు. అమెరికా పర్యటన ముగించుకుని సెప్టెంబర్ ఒకటో తేదీన హైదరాబాద్ కు కవిత తిరిగి రానున్నారు. కాగా.. ఇదే సమయంలో కేటీఆర్, హరీష్ సహా పార్టీ నేతలను రావాలని కేసీఆర్ నుంచి సమాచారం రావటం కీలకంగా మారుతోంది.

**కీలక అంశాలపై చర్చ...**

పార్టీ ముఖ్యులతో కేసీఆర్ నిర్వహించే భేటీలో పలు అంశాలు చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కేసీఆర్ ప్రణాళికలు ఈ సమావేశంలో కీలక భూమిక పోషించే అవకాశం కనిపిస్తోంది. అటు అసెంబ్లీ సమావేశాలు, కాళేశ్వరం రిపోర్ట్ తదితర పరిణామాలపై కూడా చర్చించే అవకాశం ఉంది. కాగా, ఇటీవలి కాలంలో బీఆర్ఎస్ పార్టీపై జరుగుతున్న వ్యతిరేక ప్రచారం మీద ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించి.. కౌంటర్ ప్రణాళికలు ఖరారు చేస్తారని సమాచారం. అదే విధంగా వాయిదా పడిన బీసీ సభ గురించి నిర్ణయం తీసుకోనున్నారు.

# హైదరాబాద్‌లో లవ్ జీహాద్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

- ఫహద్ అనే వ్యక్తి పాకిస్థాన్ నుంచి వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడ్డాడు
- ప్రేమ, వివాహం పేరుతో యువతులను లక్ష్యంగా చేసుకొన్నాడు
- అతడిపై మతమార్పిడి చేయించేవాడని ఆరోపణలు ఉన్నాయి
- కీర్తి అనే హిందూ యువతిని 2016లో వివాహం చేసుకున్నాడు
- ఆ తర్వాత ఆమె పేరు మార్చి దోహా ఫాతిమాగా పెట్టాడు
- హైటెక్ సిటీలో సీపాల్ అనే కంపెనీలో పని చేస్తున్నాడు
- ఆఫీసులో పనిచేసే మరో మహిళను కూడా ట్రాప్ చేశాడు
- ఫహద్, ఆ మహిళను అరెస్ట్ చేసి విచారణ చేస్తున్నారు



అతను పాకిస్తాన్ నుంచి వచ్చాడు. జాతీయత దాచి పెట్టాడు. అక్రమ పత్రాలతో ఉద్యోగం సంపాదించుకున్నాడు. ఆఫీసులో హిందూ యువతిని ప్రేమ పేరుతో ముగ్గులోకి లాగాడు. ఇస్లాంలోకి మార్చాడు. కొన్నాళ్లు కాపురం చేసి.. మళ్లీ వేరే అమ్మాయిని ట్రాప్ చేశాడు. భార్యను వదిలేశాడు. ఇప్పుడా హిందూ యువతి పూర్తిగా మోసపోయింది. కానీ ఇంకెవరూ మోసపోకూడదని లవ్ జీహాద్ కు బలి కాకూడదని.. ధైర్యంగా పోలీసుల వద్దకు వచ్చింది. ఆమెకు అండగా.. సినీ నటి కరాటే కల్యాణి ఉన్నారు.

హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మౌంట్ బంజారా కాలనీలో పాకిస్థాన్ మూలాలున్న ఫహద్ అనే వ్యక్తి, కీర్తి అనే హిందూ యువతిని మతం మార్పు చేయించి 2016లో వివాహం చేసుకున్నాడు. ఆమె పేరు మార్చి "దోహా ఫాతిమా"గా పెట్టాడు. ఫహద్.. హైటెక్ సిటీలో సీపాల్ అనే కంపెనీలో పని చేస్తున్నాడు. ఆఫీసులో పనిచేసే మరో మహిళను ట్రాప్ చేశాడు. ఆమెను కూడా మతం మార్చి పెళ్లి చేసుకున్నాడో లేదో తెలియదు కానీ కాపురం పెట్టేశారు. ఈ విషయం తెలియడంతో దోహాఫాతిమా వారిని .. వెళ్లి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు ఫహద్, ఆ మహిళను అరెస్ట్ చేసి విచారణ చేస్తున్నారు.

పోలీసుల సమాచారం ప్రకారం, ఫహద్ 1998లో పాకిస్థాన్ నుంచి భారత్ వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడ్డాడు. అతను ప్రేమ, వివాహం పేరుతో యువతులను లక్ష్యంగా తీసుకొని మతమార్పిడి చేయించేవాడని ఆరోపణలు ఉన్నాయి. పోలీసులు ఫహద్ గత రికార్డులను పరిశీలిస్తూ, మరే ఇతర బాధితులు ఉన్నారా అని ఆరా తీస్తున్నారు. ఫహద్ ప్రేమ, వివాహం పేరుతో యువతులను మతం మార్పిడి చేయించేవాడన్న ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోంది.

బాధితురాలు కీర్తి..అలియాస్ దోహా ఫాతిమా తనకు న్యాయం చేయాలని సినీ నటి, ఉద్యమకారిణి అయిన కరాటే కల్యాణిని ఆశ్రయించారు. కీర్తి కరాటే కల్యాణి దూరపు బంధువు కావడంతో ఆమె కొంత మందితో కలిసి బంజారాహిల్స్ లో ఉంటున్న పాకిస్తానీ వ్యక్తి ఫహద్ ఇంటికి వెళ్లారు. అప్పటికే అక్కడ ఆయన సహజీవనం చేస్తున్న మహిళతో సరసాలు సాగిస్తున్నారు. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి ఫహద్ జాతీయతపై పరిశీలన చేస్తున్నారు. పాకిస్తాన్ జాతీయుడికి హైదరాబాద్ లో ఐటీ ఉద్యోగం ఎలా వచ్చిందన్నదానిపై ఆరా తీస్తున్నారు. అదే సమయంలో.. అతను .. ఇక్కడే ఉండి ఎలాంటి కార్యకలాపాలకు పాల్పడుతున్నాడు.. హిందూ అమ్మాయిల్ని ఎందుకు ట్రాప్ చేస్తున్నాడన్నదానిపైనా ఆరా తీస్తున్నారు. అతను పని చేస్తున్న కంపెనీ లోనూ ఫహద్ ప్రవర్తనపై ఆరా తీస్తున్నారు. అయితే అతను అనుమానాస్పదంగా ఏమీ ప్రవర్తించలేదని.. ప్రేమించుకుని ఇష్టాపూర్వకంగానే మతం మార్చుకున్నారని.. కానీ విబేధాలు రావడంతో దూరంగా ఉంటున్నారని.. అందుకే వివాదం వచ్చిందని ఫహద్ స్నేహితులు చ్నెతున్నారు. ఈ అంశంపై పోలీసులు దర్యాప్తు చేసిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడించే అవకాశం ఉంది.

## ప్రభుత్వ పాఠశాలలకు గ్రామస్థుల సహకారం ఉండాలి

**దేవరుప్పుల, విశాలభారతి:**

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా చిన్నమడూరు గ్రామంలోని మూడు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గ్రామ యువకుడు వంగ అర్జున్ టై బెల్ట్ మరియు ఫోటో ఐడెంటిటీ కార్డులను అందించారు. గ్రామానికి చెందిన జోగేశ్వర్ జడ్పిహెచ్ఎస్ చిన్నమడూరు పాఠశాల విద్యార్థులకు షూ మరియు సాక్సులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కొరకు కట్టుబడి ఉన్నామని, ఇప్పుడు చేసినది మాత్రమే కాక ఇక ముందు కూడా మరిన్ని విషయాలలో పాఠశాలలకు సహకరిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, దేవరుప్పుల ఎంఈఓ జి. కళావతి వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, గ్రామస్తుల సహకారం ఉంటే ప్రభుత్వ పాఠశాలలో గొప్ప స్థితిలో ఉంటాయని, మండలంలోని అత్యధిక పాఠశాలలల్లో దాతల ద్వారా విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్, టై, బెల్ట్, బ్యాడ్జి, షూ అందాయని, సమాజం పాఠశాలల వైపు చూస్తుందనడానికి ఇదొక నిదర్శనమని అన్నారు. తాము పని చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చదివిస్తున్న నెల్లుట్ల మాలతీలత, కందగట్ల ఆనంద్ ప్రసాద్ లను ఈ కార్యక్రమంలో సత్కరించారు. విద్యార్థులు సావిత్రిబాయి పూలే, దుర్గాబాయి దేశ్ ముఖ్, భగత్ సింగ్, చిట్యాల ఐలమ్మ, రాణి రుద్రమదేవి మొదలగు పాత్రలతో పాటు పోలీస్, డాక్టర్, లాయర్ వంటి వృత్తుల వేషధారణతో మరియు నృత్య ప్రదర్శనలతో అందరినీ అలరించారు. ఈ వేడుకలలో వంగ దశరథ, కృష్ణ, హాస్టల్ వార్డెన్ పూర్ణచందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మర్యాల మాధవి, గ్రామ పెద్దలు, యువకులు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, ఏ. ప్రవీణ్ కుమార్, పి ప్రవీణ్, సుమతి, వరలక్ష్మి, అరుణోదయ కుమారి, నళిని, సరిత, రజనీకాంత్, అంజిరెడ్డి, రంజిత్ రావు, విజయలక్ష్మి, అశ్విని, దిలీప్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన నల్ల శ్రీరామ్

**దేవరుప్పుల, విశాలభారతి:**



మండలం, మన్ పహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చీకటి యాదగిరి అనారోగ్యంతో బాధపడుతుండగా ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు, అనంతరం ధర్మపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నూకల యాదగిరి తల్లి నూకల అయిలమ్మ ఈరోజు మృతిచెందగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్.వారి వెంట విజయ డైరీ జిల్లా చైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు రసూల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు , బోనగిరి యక స్వామి, ఓడపల్లి రవి, రెడ్డి రాజుల రమేష్, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న,డౌపాటి నర్సయ్య,సంగి కుమార్, తోటకూర వెంకన్న, ఉమేష్, అశోక్, సాత్విక్ మండల,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చొక్కయ్య కుటుంబాన్ని పరామర్శించిన తిరుపతిరెడ్డి

**దేవరుప్పుల, విశాలభారతి:**



మండలం, రాజీవ్ నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాంపల్లి నరసయ్య గారి తండ్రి రాంపల్లి.చొక్కయ్య గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతు ఈరోజు మృతిచెందారు. వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన జనగామ జిల్లా రైతు సంఘం సిపిఐ సహాయ కార్యదర్శి బిల్లా తిరుపతిరెడ్డి వారి వెంట జి డి ఎల్లయ్య, మరియు కడవెండి మల్లేష్, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే సర్కిల్ అభివృద్ధి

**మల్కాజిగిరి, విశాలభారతి:**



అందరి సహకారం ఉంటేనే సర్కిల్ అభివృద్ధి జరుగుతుందని, సర్కిల్ పరిధిలోని జీహెచ్ఎంసి సిబ్బందికి ప్రజలు సహకరించి అభివృద్ధికి తోడ్పాలని డిప్యూటి కమీషనర్ జకియా సుల్తాన కోరారు. శుక్రవారం మల్కాజిగిరి జిహెచ్ఎంసి ఆఫీసులో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగ జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, వివిధ విభాగాల అధికారులకు, కార్పొరేటర్లకు, నగర ప్రముఖులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులు మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా మల్కాజిగిరి ప్రజలు జీహెచ్ఎంసి సిబ్బందికి అన్ని రంగాలలో సహకరించి, సర్కిల్ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. జాతీయ స్ఫూర్తితో రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలను శోభాయమానంగా, శాంతియుతంగా, పరస్పర సహకారంతో నిర్వహించుకోవాలని, అందుకు సంబంధించిన అన్ని శాఖల సూచనలు, జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీలోకి మరో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే?

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో బీఆర్ఎస్ నేతలు కొందరు పార్టీని వీడుతున్నారు. కొద్దిరోజుల క్రితమే మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఇక, తాండారు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కూడా పార్టీ మారుతున్నట్టు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో రోహిత్ రెడ్డి ఈ వార్తలపై స్పందించారు. అమెరికా నుంచి వీడియో విడుదల చేశారు.

తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వీడియోలో మాట్లాడుతూ..'పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలను ఖండిస్తున్నా. గువ్వల బాలరాజును నేనే బీజేపీలోకి పంపినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు. ఇంకా కొంత మంది బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలను తీసుకొని బీజేపీలోకి వెళ్తున్నట్లు వస్తున్న వార్తలు హాస్యాస్పదంగా ఉంది. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ నమ్మవద్దు. వేల కోట్ల కాంట్రాక్ట్‌లు ఇస్తామని, ఉన్నత పదవులు ఆశచూపింది బీజేపీ. తెలంగాణకు అన్యాయం చేయవద్దని బీఆర్ఎస్ కంకణబద్దుడిగా, కేసీఆర్ మానసపుత్రుడిగా నేను సాహసం చేశాను.

సొంతలాభం ముఖ్యం కాదని, తాండూరు అభివృద్ధి ముఖ్యమని భావించాను. కొంతమంది బీజేపీ నుంచి వచ్చిన వాళ్లను బహిరంగంగా ఆ రోజు ప్రపంచానికి పట్టించాను. ధైర్యసాహసాలు చేసిన తాండూరు బిడ్డ.. వేరే పార్టీలోకి వెళ్లే ప్రసక్తే లేదు. తెలంగాణను అన్ని రకాలుగా ముందుకు తీసుకువెళ్లడానికి బీఆర్ఎస్‌తోనే వెళ్తాను. ఇతర పార్టీలతో తొత్తులుగా మారిన మీడియాను హెచ్చరిస్తున్నా.. తప్పుడు ప్రచారం చేయవద్దని కోరుతున్నాను. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నా.

బీఆర్ఎస్ కార్యకర్తలకు పూర్తి క్లారిటీ ఉంది. బీఆర్ఎస్ లోకల్ బాడీ ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహించుకున్నాం. సొంత పనుల మీద అమెరికా వచ్చాను...త్వరలోనే తిరిగి వస్తాను. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలను గెలిపించుకుంటాను. పార్టీ మార్పుపై ఎటువంటి ఆలోచన లేదు. త్వరలోనే తాండూరుకు వస్తాను' అని క్లారిటీ ఇచ్చారు.

## 51 మంది అమ్మాయిలతో తైతక్కలు

(మొదటి పేజీ తరువాయి)



చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజేంద్ర నగర్ డీసీపీ శ్రీనివాస్ స్పష్టం చేశారు.

బాకారంలోని ఓ ఫామ్ హౌస్‌లో మామస్ అనే ఉగాండాకు చెందిన మహిళ పుట్టినరోజు వేడుకలు జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు. అయితే ఇండియాలో ఆమె వీసా గడువు ముగిసినప్పటికీ అక్రమంగా నివసిస్తున్నట్లు పోలీసులు నిర్ధారించినట్లు సమాచారం. అయితే ఈ పార్టీలో 65 బీరు సీసాలు, 20 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వీరితో పాటు మిగిలిన వారి వీసాలను చెక్ చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. దీని కోసం ఇమిగ్రేషన్ అధికారులను ప్రత్యేకంగా పిలిపించినట్లు చెప్పుకొచ్చారు. పట్టుబడిన 51 మందిలో 12 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ఎక్కువ మంది అమ్మాయిలేనని సమాచారం. ఇమిగ్రేషన్ చెకింగ్ పూర్తయిన వెంటనే డ్రగ్స్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం
16.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# అంబరమంటిన స్వాతంత్ర దినోత్సవ సంబరాలు




**రాజేంద్రనగర్, విశాలభారతి:**
స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం అంబరాన్ని అంటాయి. ప్రభుత్వ కార్యాలయాలు, కాలనీలు, ఇతర ప్రదేశాల్లో మువ్వన్నెల జెండాలను భక్తి భావంతో ఎగరవేశారు. ఇందులో భాగంగా శంషాబాద్ లోని రాక్ వెల్ ఇంటర్నేషనల్ స్కూల్ లో పాఠశాల ప్రెసిడెంట్ కందకట్ల సిద్దు రెడ్డి మువన్నెల జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో వాయిస్ ప్రెసిడెంట్ ఇంద్ర సేన, కార్తీక్ రెడ్డి, సరితా రెడ్డి, రోహిత్ రెడ్డి, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

# బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డికి ఇండియన పోలీస్ మెడల్



**కూకట్ పల్లి, విశాలభారతి:**
సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ డివిజన్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. జాతీయ స్థాయిలో భారత ప్రభుత్వం ఇచ్చే ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికయ్యారు. విధుల నిర్వహణలో ఉత్తమ సేవలు అందించడం, శాంతిభద్రత పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించినందుకు భారత ప్రభుత్వం ఆయనను ఇండియన్ పోలీస్ మెడల్కు ఎంపికచేసింది. అయన గోల్కొండ కోటలో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఆయన 1991 బ్యాచ్ కి చెందినవారు. ఖమ్మం జిల్లా లోని కూనిజర్ల పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా మొదటి పోస్టింగ్ నిర్వహించారు. అనంతరం ఖమ్మం, ఉమ్మడి వరంగల్, హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమీషన రే ట్ ప్రాంతాల్లో వివిధ హెూదాల్లో పనిచేశారు. 2017 లో పదోన్నతిపై డీఎస్పీగా విధులు నిర్వహించారు. 1999 లో సేవ పతకం, 2013 లో ఉత్తమ సేవా పతకంతో పాటు 2020 లో మహెూనత సేవ పతకాన్ని అందుకున్నారు. మే 2025లో ఏసీపీగా పదోన్నతిపై సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ కు వచ్చారు. బాలానగర్ ఏసీపీగా భాధ్యతలు చేపట్టిన నాటినుంచి శాంతిభద్రత పరిరక్షణలో ప్రజలతో మమేకమై పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు రావడంతో తనకు మరింత స్ఫూర్తినిచ్చిందన్నారు. తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.అవార్డు రావడంపై బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఏడీసీపీ సత్యనారాయణ, డివిజన్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది ఏసీపీకి అభినందనలు తెలిపారు.

# పంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర వేడుకలు



**కురవి, విశాలభారతి:**
మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని బంచరాయితండ గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం ఉదయం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం తొలిపూట నుంచే గ్రామ వీధులు పూలదండలు, పతాకాలతో అలంకరించబడి దేశభక్తి వాతావరణం అలుముకుంది. గ్రామ పంచాయతీ కార్యదర్శి యాకూబ్ పాషా గౌరవప్రదంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం జాతీయ గీతం ప్రతిధ్వనించగా, చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ గళం కలిపి దేశభక్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై ఐక్యత, సోదరభావాన్ని ప్రతిబింబించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి, సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ప్రసంగాల్లో పెద్దలు యువతను దేశ అభివృద్ధి, గ్రామ ప్రగతిలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపులో స్వీట్లు పంపిణీ చేస్తూ ఆనందం పంచుకున్నారు. ఈ వేడుక బంచరాయితండ ప్రజలలో దేశప్రేమను మరింతగా మేల్కొలిపింది.

## ఉత్తమ వ్యవసాయ అధికారినిగా సాయి శ్రీజన



**తుంగతుర్తి, విశాలభారతి:**
మండల కేంద్రంలో వ్యవసాయ కార్యాలయంలో పనిచేస్తున్న ఏ ఈ ఓ సాయి శ్రీజన కు ఉత్తమ అవార్డు కు ఎంపికయ్యారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ చేతుల మీదుగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమకృత భవనంలో ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారిగా (ఏఈఓ )ప్రశంస పత్రం అందించారు. రైతంగ నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు అధికారులు గుర్తించి ఉత్తమ అవార్డు ఇవ్వడం జరిగింది. వ్యవసాయ అధికారులు సాయి శ్రీజన ను అభినందలు తెలియజేశారు.

# ప్రభుత్వ బడుల బాగుకు నడుం బిగించాలి



**తొర్రూరు, విశాలభారతి:**
ప్రభుత్వ బడుల బాగుకు అందరూ నడుం బిగించాలని యాదవ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు బత్తుల యాకయ్య యాదవ్ అన్నారు. మండలంలోని వెలికట్ట గ్రామ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన ఇద్దరు విద్యార్థులకు బత్తుల యాకయ్య ప్రోత్సాహకంగా రూ.5 వేలు, రూ.2500 లు ప్రకటించారు. గ్రామానికి చెందిన భూపతి వెంకటేష్ కుమార్తె అనిత కు పదో తరగతి పరీక్షల్లో 517 మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా, వనమాల శ్రీను కుమార్తె సింధు కు 416 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలవగా వారిరువురికి ప్రోత్సాకాలు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శుక్రవారం హెచ్ఎం పోగు శ్రీను బాబుతో కలిసి యాకయ్య విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభలో ఎవరికి తీసిపోరని, వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని పేర్కొన్నారు. ఉన్నత స్థానాలకు ఎదిగిన ఎందరో ప్రముఖులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివారిని గుర్తు చేశారు. విద్యలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించేందుకు నిర్ణయించి నాలుగేళ్లుగా ఏటా అందజేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పనకు దాతలు ముందుకు రావాలన్నారు. కన్నతల్లి లాంటి ఊరును, జ్ఞానం నేర్పిన ప్రభుత్వ బడిని మరవవద్దని కోరారు. ఉపాధ్యాయులు జెవి రామ్, కె.అనంత్ రెడ్డి, కె.వసుంధర్ ఎస్. జ్యోతి, కె.గీత, ఎస్ డి రూక్ ముద్దిన్, ఎం. కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్లోని వివిధ కాలనీల్లో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.కార్పొరేటర్ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వివిధ ప్రాంతాలు. హయత్ నగర్ వార్డ్ కార్యాలయం,గాంధీ విగ్రహం వద్ద,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఉషోదయ కాలనీ,మైత్రి విల్లాస్,సాయి సూర్య నగర్,రాఘవేంద్ర కాలనీ,సీనియర్ సిటిజన్స్ భవనం వద్ద,బీడీఎల్ కాలనీలో పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటుచేసిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో మరియు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు దేశవ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారని, స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది తమ ప్రాణాలను, కుటుంబాలను లెక్కచేయకుండా పోరాడి స్వతంత్రం తీసుకువచ్చారని ఆ ఫలాలని కాపాడుకుంటూ భావితరాలకి అందించాలని ఈ దేశం లో ఎటువంటి బేధభావాలు లేకుండా సమసమాజ నిర్మాణానికి మనం అందరం కృషిచేయాలని, ఏ వృత్తిలో ఉన్నపటికీ దేశ ఔనత్యని కాపాడే విధంగా ఉండాలని, మనం సమాజానికీ ఉపయోగపడే ఒక రోల్ మోడల్గా ఉండాలని ఏక్కడ అవినీతిని ప్రోత్సహించకుండా పేద ప్రజలకి సేవ చేస్తూ ఈ దేశ అభ్యున్నతికి పాటుపడాలని తెలుపుతూ, ఈ దేశ స్వతంత్రానికి అసువులు బాసిన స్వతంత్రసమరయోధులకి వారు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం బీజేపీ నాయకులు, కార్యకర్తలు వివిధ కాలనీలా సంక్షేమ సంఘం సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# హయత్ నగర్ పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా హయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాల మరియు ఉర్దూ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, స్కూల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ చైర్మన్ నక్క దర్శన్ గౌడ్ , సభ్యులు బోడ బిక్షపతి , బిజెపి డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, నాయకులు ప్రారంద మహేష్,ఎర్రవెలి సత్యనారాయణ, సరికొండ సురేష్, జనార్ధన్ , నరసింహ ,సురేష్ రెడ్డి, సూర్య, ఎర్ర శ్రీకాంత్,ఎర్ర శ్రీనివాస్, లక్ష్మణ్, అరుణ్, ప్రేమ్, అఖిల్, ప్రణవ్ రెడ్డి పాల్గొన్నారు.



# హుక్కా పార్టీ.. 7 యువకులు అరెస్ట్

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
హౌస్ లో హుక్కా తాగుతున్న ఏడుగురిని శంషాబాద్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు.. గురువారం అర్ధరాత్రి అందాజ 12:15 గంటల సమయంలో శంషాబాద్ రూరల్ పోలీసులకు కొందరు గండిగూడ గ్రామంలోని ఎం ఆర్ జీ ఫామ్ హౌస్ లో హుక్కా తాగుతున్నారని సమాచారంతో పోలీసులు అక్కడికి వెల్లారు. నగరానికి చెందిన ఏడు మంది అనుమతి లేకుండా పార్టీ చేసుకుంటున్నట్లు గుర్తించారు. హుక్కా పరికరాలను, స్కూటీ, 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపారు.



# పేద మహిళలకు చీరల పంపిణీ

**మణుగూరు, విశాలభారతి:**
పట్టణంలోని వాసవీ సురక్ష బస్టాండ్ వద్ద మణుగూరు వాసవీ క్లబ్, వాసవీ వనితా వైభవం ఆద్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ అధ్యక్షుడు శ్యామ్, వాసవీ వనితా వైభవం అధ్యక్షురాలు బొగ్గవరపు అంజలి లు జండా ఆవిష్కరించారు. జాతీయ గీతాలను ఆలపించి దేశ స్వాతంత్రం కోసం స్వాతంత్ర సమరయోధులు చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సుమారు 60 మంది నిరుపేదలకు, మున్సిపాలిటీ సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వాసవీ సురక్ష బస్టాండ్ వద్ద జరిగే కార్యక్రమాలకు పుర ప్రజలు హాజరై వాసవీ క్లబ్ సేవలను గౌరవించడం అభినందనీయం అన్నారు. ఇటీవల మణుగూరు పట్టణంలో ప్రయాణికుల సౌకర్యార్థం సిమెంట్ బల్లలు ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, వర్తక సంఘం అధ్యక్షులు దోసపాటి నాగేశ్వరరావు, కంకటాల సాయి, ఐపీసీ బండారు నరసింహారావు, జిల్లా జాయింట్ సెక్రటరీ చిట్టూరి శేషు బాబు, జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, చిత్తలూరి రమేష్, వడియాల ప్రభాకర్, సుగ్గల భాను, వెచ్చా చంద్ర శేఖర్, మోహన్ రావు, బొడ్డు పుల్లారావు, సూర్యం పాల్గొన్నారు.




# ఆపద కాలంలో ఆదుకునేందుకు రక్తదానం

**మణుగూరు, విశాలభారతి:**
ఆపద కాలంలో ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలని మణుగూరు మొబైల్ (రిపేరింగ్) అసోసియేషన్ అధ్యక్షులు శంకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం 79 వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మణుగూరు 100 పడకల ఏరియా ఆసుపత్రిలో మొబైల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు రక్తదానం చేశారు. ప్రాణపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, రక్తదానం చేయడం ద్వారా చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఈ సందర్భంగా ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ వైద్యులు డాక్టర్ సునీల్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానమని ఒక్క బాటిల్ రక్తం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుందన్నారు. రక్తదాన శిబిరాల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి ప్రమాదాలు జరిగి వచ్చే రోగాలకు అవసరమైన రక్తాన్ని వెంటనే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన రక్తాన్ని ఆస్పత్రి రక్త నిల్వ కేంద్రంలో భద్రపరిచి అత్యవసర సమయాల్లో ప్రమాదంలో గాయపడిన, క్షతగాత్రులకు, ప్రసవ సమయంలో అవసరమున్న గర్భిణీలకు ఉచితంగా అందించనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా స్వచ్ఛందంగా రక్తం ఇవ్వడానికి ముందుకు వచ్చిన మణుగూరు మొబైల్ అసోసియేషన్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ రక్తదాన శిబిరంలో శ్రీకాంత్, తేజావత్ సురేష్, ధర్మ, రవళి రాము, ఆరు రఫీ, పూర్ణచందర్రావు, సద్దాం, నవాబ్ సద్దాం, రవికుమార్, సురేష్ భవాని, భగవత్ రాంపూరి, జావిద్ ఖాన్, వంశీ, ప్రసాద్, కృష్ణ, స్టార్ మొబైల్ తదితరులు పాల్గొన్నారు.



**మహబూబాబాద్, విశాలభారతి:**
స్వాతంత్ర దినోత్సవం సందర్భంలో చిన్న గూడూరు మండల మేఘ్య తండాలో బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ బాదావత్ సురేష్ మానవత్వం చాటుకున్నారు. గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ సిబ్బంది బానోత్ మంగ్య నాయక్ కుమార్తె రుద్రాక్షి వైరల్ జ్వరంతో బాధపడుతుందన్న విషయం తెలుసుకున్న సురేష్, శుక్రవారం ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు. వైద్య సూచనలు ఇచ్చి, పండ్లు మరియు పోషకాహారం అందజేశారు. “ఎవరికైనా ఆపద వచ్చినా నేనున్నాను” అని హామీ ఇచ్చారు. ఆయన చర్య గ్రామ ప్రజల్లో కృతజ్ఞతాభావాన్ని రేకెత్తించింది.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం
16.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## హనుమాన్ యువజన సంఘం అధ్యక్షులుగా అత్తాపూరం రాజు రెడ్డి



**చౌటుప్పల్, విశాలభారతి:**
మండల కేంద్రంలోని మల్కాపురం గ్రామంలో హనుమాన్ యువజన సంఘం సమావేశం ఏర్పాటు చేసి అదేవిధంగా హనుమాన్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హనుమాన్ యువజన సంఘం నూతన అధ్యక్షులుగా అత్తాపురం రాజు రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యక్షులు అత్తాపురం వంశీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సుంకర శ్రీకాంత్ గౌడ్, జనరల్ సెక్రెటరీ రామస్వామి యశ్వంత్ రెడ్డి,కార్యదర్శి దేవ మచ్చేందర్ ముదిరాజ్, సాంస్కృతిక కార్యదర్శి ఎండి జానీ, ఆటల కార్యదర్శి మల్కాజ్గిరి శ్రీకాంత్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**రాజేంద్రనగర్, విశాలభారతి:**
79 వ స్వాతంత్ర వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్ దేవ్ పల్లి డివిజన్ ప్రేమావతి పేట్ కెన్వర్త్ లో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. స్వాతంత్రం కోసం తమ ప్రాణాలర్పించిన మహానుభావులను స్మరించుకుంటూ ఎందరో మహానుభావాల త్యాగ ఫలితం స్వాతంత్ర దినోత్సవం అన్నారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్స్ సొసైటీ కమిటీ సభ్యులు డివిజన్ లోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఎల్ బి నగర్లో...**
ఎల్. బి నగర్ నియోజకవర్గం లో కామినేని ఆటో యూనియన్ మరియు ఎల్. బి నగర్ చౌరస్తా యువ చైతన్య ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించిన టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి,ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగమే నేటి ఈ స్వాతంత్ర భారత్ అన్నారు. ప్రతి ఒక్కరూ మహనీయులను స్మరించుకుంటూ మహనీయుల అడుగుజాడల్లో నడవాలని, వారి ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, శ్యామల్,రెడ్డి పుల్లయ్య, విటల్ రెడ్డి,జాకీర్ మరియు ఆటో యూనియన్ నాయకులు బాలకిషన్, సాయి, రమేష్,వీరారెడ్డి, భూపాల్, రుద్రేశ్,వెంకటయ్య రవి నాయక్, పాండు తదితరులు పాల్గొన్నారు.

**ఎల్ బి నగర్లో...**
79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వైశ్య హాస్టల్లో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ అడ్వైసరి బోర్డ్ సెంట్రల్ కమిటీ న్యూఢిల్లీ చైర్మెన్ గంజి రాజమౌళి గుప్త తో కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమరయోధుల పోరాట బలం అమరవీరుల త్యాగఫలం బ్రిటీష్ పాలకులపై తిరుగులేని విజయం మన స్వాతంత్ర్య దినోత్సవం అని సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకుని భారత జాతి విముక్తి పొందిన చారిత్రాత్మకమైన రోజు ఇది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుగ్గరపు దయానంద్ ,రిటైర్డ్ ఐఏఎస్ గెళ్ళి ప్రభాకర్ , ముత్యాల సత్తయ్య, వుడుత పుర్షోత్తం , కక్కిరాల రమేశ్ , నరేష్ గుప్త , శ్రీధర్ గుప్త, నాయకులు ట్రస్ట్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వైశ్య



హాస్టల్లో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ అడ్వైసరి బోర్డ్ సెంట్రల్ కమిటీ న్యూఢిల్లీ చైర్మెన్ గంజి రాజమౌళి గుప్త తో కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమరయోధుల పోరాట బలం అమరవీరుల త్యాగఫలం బ్రిటీష్ పాలకులపై తిరుగులేని విజయం మన స్వాతంత్ర్య దినోత్సవం అని సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకుని భారత జాతి విముక్తి పొందిన చారిత్రాత్మకమైన రోజు ఇది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుగ్గరపు దయానంద్ ,రిటైర్డ్ ఐఏఎస్ గెళ్ళి ప్రభాకర్ , ముత్యాల సత్తయ్య, వుడుత పుర్షోత్తం , కక్కిరాల రమేశ్ , నరేష్ గుప్త , శ్రీధర్ గుప్త, నాయకులు ట్రస్ట్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

**మేడిపల్లిలో...**
పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా స్థానిక మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని శ్రీ సాయి ఎంక్లేవ్, విహారిక కాలనీ,సాయి హిల్స్, కార్ల్ అకాడమీ, ఇంద్రప్రస్థాన్, వెస్ట్ క్రాంతి కాలనీ శ్రీ సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ మరియు కామన్,25వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల సేవలను గుర్తుచేసుకుంటూ, మిఠాయిలు పంచడం జరిగింది. ఈ యొక్క జెండా వందన కార్యక్రమంలో 25వ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, డివిజన్ నాయకులు,కాలనీవాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు.



**పెద్ద అంబర్ పేట్లో...**
హయత్ నగర్ లేబర్ అడ్డ వద్ద తెలంగాణ స్టేట్ రాజీవ్ గాంధీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్టియుసి ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ బిల్డింగ్ యూనియన్ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎరగాని నాగన్న గౌడ్ జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగ ధనుల పుణ్యఫలమే ఈ స్వాతంత్ర్యం అని, అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టి యు సి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దవూర బ్రహ్మయ్య, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇరుగు యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ దార మల్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి కిన్నెర లాలయ్య, సలహాదారులు కృపాటి యాదగిరి, ఉపాధ్యక్షులు సదినం లక్ష్మయ్య, చాగంటి ప్రభాకర్, చెడితోడి మహేష్, చింతకుంట్ల అంజయ్య, కోశాధికారి: ఆకారపు రాము, సోషల్ మీడియా కన్వీనర్ దూరు యాకయ్య (మిమిక్రీ యాకన్న), కార్యదర్శి నవీల సైదులు, ఆర్గనైజర్ కార్యదర్శి ధర్మారావు ప్రేమ్ చంద్, సదినం శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ దండెం రమేష్, ఇరుగు మహేష్, కార్యవర్గ సభ్యులు మట్టి ఎల్లేష్, మేడి ఈదయ్య, గుండెపంగు రాములు, తప్పెట్ల సోమయ్య, దూరు మల్లేష్, కే రమేష్, దూరు నరసింహ,దూరు వెంకన్న పాల్గొన్నారు.

**దేవరుప్పులలో...**
మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. మన స్వాతంత్ర్యం అనేది ఎందరో వీరుల బలిదానాలు, నేతల త్యాగాల ఫలం. దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అని వారు పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి జయంతిని పురస్కరించుకొని గొల్లపల్లి గ్రామ స్టేజి వద్ద శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. శ్రీకాంతాచారి ఉద్యమ స్ఫూర్తి, త్యాగం చిరస్మరణీయమన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీకాంతాచారి స్ఫూర్తితో స్వరాష్ట్ర అభ్యున్నతిలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రామ్ సింగ్ నాయక్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు లింగాల రమేష్ రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు సీనియర్ నాయకులు జేరిపోతుల సాయిలు జోగు సోమనరసయ్య ఆలకుంట్ల యాదగిరి చిలిపురం సోమయ్య ఎండి కాసీమ్ మజార్ పాషా కూతాటి నరసింహులు తీగల సత్తయ్య బానోతు రాజన్న నాయక్ కొత్త జలంధర్ రెడ్డి అనంతోజు కృష్ణమూర్తి శీల తిరుమలేష్ తాటిపెల్లి మహేష్ బస్వ వెంకన్న దుబ్బాక రత్నాకర్ రెడ్డి కారుపోతుల బిక్షపతి మైదం జోగేశ్వర్ కోతి ప్రవీణ్ గండిపల్లి యాకయ్య తోటకూరి క్రిష్టయ్య లొడంగి వెంకటేశ్వర్లు మేకపోతుల నరసింహులు బోనగిరి యాకస్వామి గేమా నాయక్ దేవా నాయక్ రాజన్న నాయక్ చింత యాదగిరి చింత సోమయ్య వర్రె మధు ఎర్రయ్య గోపాల్ దాస్ మల్లేష్ గొడిశాల మల్లేష్ నక్క రమేష్ తోటకూరి దశరథ మడికొండ ఎల్లయ్య తోటకూరి రామచంద్రు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

**పెద్ద అంబర్ పేట్లో...**
79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ నందు ఘనంగా ఏర్పాటు చేసిన స్వతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకో వడం జరిగింది, ఈ సందర్భంగా హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి స్వతంత్ర సమరయోధులను స్మరించుకొని వారికి నివాళ్లు అర్పించడం జరిగింది , ఈ యొక్క కార్యక్రమంలో అడ్మిన్ ఎస్ ఐ వెంకట్ రెడ్డి, ఎస్ ఐ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.











## ఉత్తమ అవార్డు అందుకున్న వాజేడు ఎంపీడీవో

**వాజేడు, విశాలభారతి:**
ములుగు జిల్లా వాజేడు మండలం కేంద్రంలో ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. వాజేడు మండల పరిధి ప్రభుత్వ కార్యాలయాల్లో 79వ స్వతంత్ర దినోత్సవం కార్యక్రమాన్ని ప్రభుత్వ లాంఛనాలతో మూడు రంగుల జాతీయ పతాకాన్ని ఎగిరేసి దేశం కోసం ఎంతోమంది వీరుల త్యాగ ఫలితం ఈరోజు జరుపుకుంటున్న స్వతంత్ర దినోత్సవం అని స్వతంత్ర కోసం ప్రాణాలు త్యాగం చేసిన వీరులను గుర్తు చేసుకుంటూ స్వతంత్రీయ యోధులకు జోహార్ అంటూ పిల్లలు నినాదాలు చేయడం జరిగింది. వాజేడు మండల ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చేతులు మీదుగా ఉత్తమ అవార్డు అందుకోవడంతో, మండల ప్రజాప్రతినిధులు, ఉద్యోగస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## జిల్లా పరిషత్ పాఠశాలలో వాటర్ ప్లాంట్ ఓపెనింగ్

**తిరుమలగిరి, విశాలభారతి:**
సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో ఆగస్టు 15 శుక్రవారం రోజున జిల్లా పరిషత్ పాఠశాల యందు కమ్యూనిటీ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో మెయింటెనెన్స్ దాత యామ గాని యాదగిరి గౌడ్ వాళ్ళ తండ్రి యామగాని రాజాలు జ్ఞాపకార్థం మినీ వాటర్ ప్లాంట్ ప్యూరిఫైయర్ ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో పిల్లలకు మంచి నీరు అందించాలని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యామ గాని యాదగిరి మాట్లాడుతూ తాటిపాముల మా ఊరు అయినందుకు ఈ ఊరికి ఎంతో కొంత నేను సేవ చేయాలన్న దృక్పథంతో జిల్లా పరిషత్ పాఠశాలలో బడి పిల్లలకు మంచినీళ్లు అందించాలన్న మంచి ఉద్దేశంతో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగింది. ఇకముందు కూడా నా శక్తి మేరకు నేను సహాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్ ఎర్ర యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యామ గాని సుదర్శన్, టిఆర్ఎస్ మాజీ సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, తాటిపాముల నరసింహ, భాకి సామేలు, జోగు సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ సమైక్యతకు ప్రతి పౌరుడు కృషి చేయాలి

**కూకట్ పల్లి, విశాలభారతి:**
స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ప్రతి భారత పౌరుడు జాతీయ సమైక్యత పరిరక్షణకు కృషి చేయాలని దీనబంధు కాలనీ సొసైటీ అధ్యక్షుడు ఎం. మహేందర్ నాయక్ పిలుపునిచ్చారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సొసైటీ కార్యాలయంలో కాలనీవాసులతో కలిసి మహేందర్ నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహనీయుల పోరాటం, త్యాగాల ఫలితంగానే దేశం బ్రిటిష్ వలస పాలకుల బానిస సంకెళ్ళ నుండి విముక్తి సాధించిందని పేర్కొన్నారు. ప్రతి భారతీయుడు గుండెల నిండా దేశభక్తిని నింపుకుని జాతీయ సమైక్యత కాపాడేందుకు కృషి చేయాలని, పౌరుల్లో జాతీయ భావాన్ని మరింత పెంపొందించుకోవాలని సూచించారు. మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి ఆవుల రాజు, వార్డు సభ్యుడు ఎల్లం నాయుడు, మోహన్ రావు, సుహాస్, రాంబాబు, బసవరాజు, గణేష్, లింగరాజు, సదానంద్, శ్రీనివాస్, సుదర్శన్, వెంకటేష్, భాస్కర్ రావు, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## బాలానగర్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కూకట్ పల్లి, విశాలభారతి:**
బాలానగర్ పోలీస్ స్టేషన్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా, సీఐ నర్సింహా రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సమరయోధులకు, త్యాగమూర్తులకు ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకల్లో భాగంగా, సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ, "మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేశారన్నారు. వారి త్యాగఫలం వల్లే నేడు మనం ఈ సంబరాలను జరుపుకుంటున్నామని ప్రపంచంలోనే మన దేశం అన్ని విధాలుగా ఉన్నతమైనది అని నిరూపించే దిశగా మనం అడుగులు వేయాలన్నారు. ప్రతి పోలీస్ అధికారి దేశాన్ని, చట్టాన్ని, సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలి" అని పిలుపునిచ్చారు. అంతేకాకుండా, దేశ ద్రోహులకు, అరాచక శక్తులకు, తప్పుడు పనులు చేసే వారికి పోలీసులు సింహ స్వప్నంలా ఉండాలని ఆయన ఉద్ఘాటించారు. ప్రజలందరూ ప్రేమానురాగాలతో కలిసిమెలిసి ఉండాలని కోరుతూ, అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐ సక్రమ్, ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్యతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## విజేతలకు బహుమతులు ప్రధానం

**ఆర్మూర్, విశాలభారతి:**
క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మల్లు సంజీవ్ ( విరాట్ కోహ్లీ) పిప్పెర జైపాల్ రెడ్డి, తారు కార్తీక్ అధ్వర్యంలో ఆర్గనైజేషన్ ద్వారా బాద్గుణ, ఉమ్మేడ, మాయాపూర్ గ్రామాలకు చెందిన యువకులకు క్రికెట్ పోటీలను నిర్వహించారు. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం బాద్గుణ ప్రైమరీ స్కూల్ వద్ద గెలుపొందిన క్రీడా కారుల జట్టు కు బహుమతి ప్రధానం చేశారు. గెలుపు ఓటమి సమానంగా తీసుకోవాలని యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం
16.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

- నేను సగటు మధ్యతరగతి ఆలోచనలు ఉన్న ముఖ్యమంత్రిని
- అపోహలు, అనుమానాలను దాటుకుని అభివృద్ధి ప్రణాళికలు
- కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందిస్తున్నము



# మీ పెట్టుబడులకు

- ప్రభుత్వ పాలసీ, కన్‌స్ట్రక్షన్ రెండూ అభివృద్ధికి గ్రోత్ ఇంజన్స్ లాంటివి
- హైదరాబాద్‌ను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సిద్ధం
- పెట్టుబడులకు రక్షణ కల్పించడమేకాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహకాలు
- 2024లో లక్ష కోట్ల రూపాయల విలువైన గృహ విక్రయాలు జరిగాయి

# నాదీ భరోసా: సీఎం రేవంత్ రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

క్రెడాయ్ నిర్వహిస్తోన్న హైదరాబాద్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం చేశారు. అపోహలు, అనుమానాలను దాటుకుని రాష్ట్ర అభివృద్ధిలో ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని సీఎం చెప్పారు. అపోహలు సృష్టించడం ద్వారా అభివృద్ధిని అడ్డుకోవాలనుకునేవారికి కనువిప్పు కలిగించేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందిస్తున్నానని సీఎం తెలిపారు. ప్రభుత్వం పాలసీ, కన్‌స్ట్రక్షన్ రెండూ.. రాష్ట్ర అభివృద్ధికి గ్రోత్ ఇంజన్స్ లాంటివి అని సీఎం అన్నారు.

పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకుండా చూడటం వల్లే మనం ప్రపంచంతో పోటీ పడగలుగుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'నాయకుల మధ్య ఉన్న భిన్నాభిప్రాయాలు కొంతకాలం అనుమానాలు, అపోహలకు తావిస్తుంది. పారదర్శక పాలసీలతో పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం. పెట్టుబడులకు రక్షణ కల్పించడమేకాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత మా ప్రభుత్వానిది.. మాది. రాజకీయ నాయకులు సృష్టించే అపోహలకు మీరు ఊతం ఇస్తే నష్టపోయేది మీరే. అలాంటి అపోహలను తొలగించడానికే ఇక్కడికి వచ్చా. ఇతర దేశాల ప్రతినిధులను ఇక్కడ పెట్టుబడులకు ఆహ్వానించే మేము%ా% ఇక్కడే ఉన్న మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం?' అని సీఎం రేవంత్ రియల్ ఎస్టేట్ రంగ ప్రముఖుల్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

హైదరాబాద్‌ను మరింత అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం సుదీర్ఘ ప్రణాళికలతో ముందుకు




వెళ్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ముఖ్యంగా, మెట్రో రైలు విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, గత పదేండ్ల నిర్లక్ష్యం వల్ల నష్టపోయిన హైదరాబాద్‌ను మళ్లీ అగ్రస్థానానికి తీసుకువస్తామని తెలిపారు. నాగోల్ నుంచి ఎల్‌బీ నగర్, ఆపై చాంద్రాయణగుట్ట మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మెట్రో మార్గాన్ని రీడిజైన్ చేశామని తెలిపారు. అలాగే, కూకట్‌పల్లి నుంచి పటాన్‌చెరు వరకు, హైటెక్ సిటీ నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు మెట్రోను విస్తరించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

పెట్టుబడుల విషయంలో మీకే మా మొదటి ప్రాధాన్యత అని క్రెడయ్ నిర్వాహకుల్ని ఉద్దేశించి ప్రసంగించిన సీఎం రేవంత్ రెడ్డి.. 'నేను సగటు మధ్యతరగతి ఆలోచనలు ఉన్న ముఖ్యమంత్రిని. కొల్లగొట్టి విదేశాలకు తరలించుకుపోవాలన్న విశాల దృక్పథం ఉన్న వాడిని కాదు.

నవరాజ శ్రేయన్సు కోనవేం నేను ఆలోచిస్తా..అందుకే మీరు అడిగిన కొన్నింటికి నేను అంగీకరించకపోవచ్చు.. నేను ఎప్పటికీ మీకు ఆ రకంగా సహకరించను.. పారదర్శక



విధానంలో ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధికి సహకరించేందుకు నాకు అభ్యంతరం లేదు.' సీఎం క్లారిటీ ఇచ్చారు.

సమగ్ర క్రీడా విధానం, మౌలిక వసతుల విస్తరణ, రియల్ ఎస్టేట్ జోన్ల అభివృద్ధి నగర రియల్టీ రంగానికి కలిసివస్తాయని చెప్పారు. 2024లో లక్ష కోట్ల రూపాయల విలువైన గృహ విక్రయాలు జరిగాయని తెలిపారు. క్రెడాయ్ హైదరాబాద్ ప్రధానకార్యదర్శి క్రాంతికిరణ్‌రెడ్డి మాట్లాడుతూ.. జల వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ కుర్రా శ్రీనాథ్, కో కన్వీనర్ అరవింద్‌రావు, క్రెడాయ్ నేషనల్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ జీ రాంరెడ్డి, క్రెడాయ్ తెలంగాణ ప్రెసిడెంట్ ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యక్షులు మనోజ్‌కుమార్ అగర్వాల్, కే అనిల్‌రెడ్డి, రవిప్రసాద్, సంజయ్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొనుగోలుదారుల అవసరాలకు అనుగుణంగా ఉండే స్థిరాస్తులను ఎంపిక చేసుకునేలా క్రెడాయ్ హైదరాబాద్ రియల్టీ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆదివారం వరకు కొనసాగే ఈ ప్రదర్శనలో ఒకే వేదిక ద్వారా కమర్షియల్, రెసిడెన్షియల్, విల్లా, ఓపెన్ ప్లాట్లతోపాటు పర్యావరణహితమైన గృహాలను ఎంపిక చేసుకునేలా ప్రాజెక్టులను నిర్మాణ సంస్థలు ప్రదర్శించాయి. నగరం నలువైపులా విస్తరించి ఉన్న 300కు పైగా ఉన్న ప్రాజెక్టులను ఇక్కడ ప్రదర్శిస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ఈ రియల్టీ ప్రదర్శన ఉంటుందని, కొత్తగా సొంతింటి కోసం వెదుకుతున్నవారికి ఈ ప్రాపర్టీ షో సరైన వేదిక అని క్రెడాయ్ హైదరాబాద్ వర్గాలు వెల్లడించాయి.



### జి.రాంరెడ్డి, ప్రెసిడెంట్ ఎలెక్ట్, క్రెడాయ్ నేషనల్ ...

సీఎం రేవంత్ రెడ్డి క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవానికి రావడం పెద్ద ఊపు ఇస్తుంది. అధికారాన్నిచేపట్టినప్పటి నుంచి హైదరాబాద్, తెలంగాణ అభివృద్ధి కోసం ఎంతో పట్టుదల, దీక్షతో పని చేస్తున్నారు. మీ హయాంలోనే ఫ్యూచర్‌సిటీ, మూసీ అభివృద్ధి, త్రిపుల్ ఆర్, పర్యాటక అభివృద్ధి జరుగుతుందని నమ్ముతున్నాం. క్రెడాయ్ తరుపున అన్ని విధాలా ప్రభుత్వానికి మద్దతు ఉంటుంది.



### కె.ఇంద్రసేనారెడ్డి, అధ్యక్షుడు, క్రెడాయ్ తెలంగాణ...

తెలంగాణ వ్యాప్తంగా 15 ఛాప్టర్లలో వెయ్యిమంది డెవలపర్లు ఉన్నారు. ప్రభుత్వానికి, డెవలపర్లకు మధ్య వారధిగా క్రెడాయ్ పనిచేస్తుంది.. గతంనుంచి కూడా మీ ప్రభుత్వాలు చేసిన పనులు నిశ్శబ్దంగా ఉంటాయి కానీ తరతరాలకు ఉపయోగపడేవిగా ఉంటాయి. హైటెక్‌సిటీకి పడిన పునాదితో దేశంలోనే లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయి. 18 నెలల్లో 2 కోట్ల చదరపు అడుగులు ఆఫీస్, కమర్షియల్ స్పేస్ లీజింగ్ జరిగింది. 2లక్షల ఉద్యోగాలు వచ్చాయి. బిల్డ్ నౌ వచ్చాక 90 శాతం సమస్యలను పరిష్కరించింది.



### బి.జగన్నాథ్‌రావు, ప్రెసిడెంట్ ఎలెక్ట్, క్రెడాయ్ హైదరాబాద్...

పదేళ్ల తర్వాత ప్రాపర్టీ ప్రారంభోత్సవానికి సీఎం రావడం మాకు చాలా సంతోషాన్నిచ్చింది. హైదరాబాద్‌లో గత ఏడాదిలో లక్ష ఇళ్లు విక్రయించారు. 20ఏళ్లలోపే 100 మిలియన్ చ.అ. గ్రేడ్ ఏ కార్యాలయాల భవనాలు వచ్చాయి. బెంగళూరుకు 23 ఏళ్లు, ముంబయికి 55 ఏళ్లు పట్టింది. హైదరాబాద్ నగరానికి ఏ ప్రభుత్వం ఇవ్వనంత బడ్జెట్ ఇచ్చారు. అన్ని విషయాల్లో ప్రభుత్వం వెంటే నడుస్తాం.



### ఎన్.జైదీప్‌రెడ్డి, అధ్యక్షుడు, క్రెడాయ్ హైదరాబాద్...

సీఎం 18 నెలల కాలంలో రోజు 18గంటలు పనిచేస్తూ తెలంగాణ మోడల్ గుర్తింపు పొందేలా కృషి చేస్తున్నారు. పర్యాటకం, క్రీడా విధానాల రూపకల్పన, మౌలిక వసతుల విస్తరణ వంటి చర్యలు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్తాయి. భూభారతి, బిల్డ్‌నౌ వంటివి ఫలితాలు ఇస్తున్నాయి. మూసీ అభివృద్ధి, ఫ్యూచర్‌సిటీ, హైడ్రా వరకు అన్నింటికి క్రెడాయ్ సంఘాలు సంపూర్ణ మద్దతునిస్తున్నాయి. ప్రాపర్టీ షోకు వచ్చినందుకు సీఎంకు ధన్యవాదాలు.



### కుర్రా శ్రీనాథ్, ఉపాధ్యక్షుడు, క్రెడాయ్ హైదరాబాద్, ప్రాపర్టీ షో కన్వీనర్...

సీఎం మాటల్లో ఎంతో నిజం ఉంది.. ఆవేదన ఉంది. కులం, మతం, వర్గం, ప్రాంతాలకు అతీతంగా ఎక్కడెక్కడినుంచో వచ్చి ఇక్కడ స్థిరపడి..మనమందరం ఒక్కటే అన్న భావనను భాగ్యనగరం తీసుకొచ్చింది. అలాంటి నగరంపై ఎవరైనా అపోహలతో మాట్లాడితే పటాపంచలు చేయాల్సిన బాధ్యత మనదే. అలా చేయకపోతే మనకే ప్రమాదమనే విషయాన్ని సీఎం చెప్పారు. ఆయనకు ఆలోచన ఉంది.. ఆచరణలో పెట్టే దమ్ము ఉంది. ప్రభుత్వం చేపట్టిన కొత్త నగర నిర్మాణంలో, మూసీ అభివృద్ధిలో సీఎంకు అండగా ఉందాము.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం
16.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## ఘనంగా 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయం ముందు జాతీయ జెండాను ఆవిష్కరించిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాలకవర్గం సభ్యులు, అధికారులు,వర్తకులు,రైతులు,మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దుష్ట పాలన నుంచి పాలకుర్తికి విముక్తి కల్పించాం



## టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి

**తొర్రూరు, విశాలభారతి:**
బిఆర్ఎస్ ప్రభుత్వ దుష్ట పాలన నుంచి పాలకుర్తి ప్రజలకు విముక్తి కల్పించామని టిపిసిసి ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ అనుమాన ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 100 అడుగుల జాతీయ జెండాను ప్రతిష్టాపన నిర్మాణ, నిర్వహణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావుతో కలిసి ఝాన్సీ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ఇబ్బందులు పడ్డారని, వారికి స్వేచ్ఛ స్వాతంత్రాలు తీసుకు రావడంలో కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం 2023 లోనే వచ్చిందన్నారు. ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడిందన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని మండలాలను ప్రగతి పతంలో ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన అభివృద్ధి ఆపబోమని స్పష్టం చేశారు.అనంతరం నితిన్ ఫౌండేషన్ లో వందేమాతరం డైరెక్టర్ రవీందర్ రావు ఆహ్వాన మేరకు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకట చారి, నాయకులు పెదగాని సోమయ్య, గంజి విజయపాల్ రెడ్డి,చావల బాపురెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి,కందాడి అశోక్ రెడ్డి,గుండాల నర్సయ్య, చెవిటి సధాకర్, ధరావత్ సోమన్న,నర్కూటి గజానంద్, జలకం శ్రీనివాస్, దొంగరి రేవతి శంకర్,అలువాల సోమయ్య, దేవేందర్ రెడ్డి, సోమిరెడ్డి, కుషాల్, రాజేష్ యాదవ్, మనోహర్, కృపాకర్ రాజు,బిజ్జాల అనిల్,మహేష్ యాదవ్, వెలుగు మహేశ్వరి, హేమంత్, పంజా కల్పన, జలీల్, హరిత, రాణి, అనిత, రమేష్ నాయక్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో
# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



### 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకున్నారు. అనంతరం, మార్క్ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత లివర్ హెల్త్ చెకప్ క్యాంపును ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ క్యాంపులో కాలేయ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహించడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మార్క్ హాస్పిటల్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సహకార సంఘాలను పొడగించడం హర్షనీయం



**తొర్రూరు, విశాలభారతి:**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాల పదవీ కాలాన్ని తొడగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ అన్నారు.
ఈ మేరకు తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట పిఎసిఎస్ పాలకవర్గ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ హరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీకాలం మరో ఆరు నెలలు పొడగించడంతో రైతులకు మేలు చేకూరుతుందని తెలిపారు.
సహకార సంఘాల ద్వారా రైతులకు ఆర్థిక,ఆర్థికేతర ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు.సహకార సంఘాల ద్వారా రైతులకు పంట రుణాలతో పాటు దీర్ఘకాలిక రుణాలు, బంగారం తాకట్టు, వాహన, ఇతర రుణాలు అందజేస్తున్నారని, అలాగే ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాల విక్రయాలు చేపడుతున్నామన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ప్రతీ సీజన్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు కె.జనార్ధన్ రాజు, ఉపేందర్ రెడ్డి,టీకు నాయక్, బానోత్ వెంకన్న,బాలు నాయక్, పాపిరెడ్డి, అన్నపురం రవి, యనమల ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# సమరయోధుల వల్లే స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు

**తొర్రూరు, విశాలభారతి:**
సమరయోధుల పోరాట ఫలితంగానే ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభిస్తున్నాయని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సుగుణాకర్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని, సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాత్ర కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి జ్వలిత, వైద్యులు శంకర్, గిరి ప్రసాద్, మీరాజ్, ప్రియాంక, డిపిఎమ్ఓ వనాకర్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.






## పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కీసర, విశాలభారతి:**
అహ్మద్ గూడ పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి శ్రీలత చన్న ప్రగడ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మరియు ఇంటరాక్ట్ క్లబ్ సెర్మని వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ శ్రీ మల్కా కొమురయ్య నియోజకవర్గ టీచర్స్ ఎమ్మెల్సీ, చైర్మన్ పల్లవి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్స్ మరియు ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ గౌరవనీయులైన శ్రీ సుశీల్ కుమార్ స్వాతంత్ర దినోత్సవ మరియు ఇంటరాక్ట్ క్లబ్ సెర్మనీ వేడుకలలో పాల్గొన్నారు. భరతమాత పటానికి పూలమాల వేసి, జాతీయ జెండాని ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు.విద్యార్థినీ విద్యార్థులు సంగీత, నృత్యసాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పాఠశాల హెడ్ గర్ల్ ప్రజ్ఞ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు స్వాతంత్ర పోరాట వీరుల గాథలను, ప్రాణ త్యాగాలు చేసిన నాయకుల గురించి ప్రసంగించారు. ఇంటరాక్ట్ క్లబ్ సెర్మనీ వేడుకలో భాగంగా మొదట దీప ప్రజ్వలన చేసి, స్వాగత నృత్యంతో విద్యార్థులు కార్యక్రమాన్ని ప్రారంభించారు.



## జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రభుత్వ విప్
### డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్

**మహబూబాబాద్, విశాలభారతి:**
79వ భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రాంగణంలో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, జాతీయ జెండా ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందరావు, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, జిల్లా అధికారులు, స్వాతంత్ర సమరయోధులు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.




## స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ మహోత్సవం

**మహబూబాబాద్, విశాలభారతి:**
మహబూబాబాద్ పట్టణ శివారులోని బైపాస్ రోడ్‌పై ఉన్న స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్ ఆవరణ ఈరోజు స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సాహంతో కళకళలాడింది. తెల్లవారుజామునే విద్యార్థులు భరతమాత, గాంధీ, భగత్‌సింగ్, సుభాష్‌బోస్, రాణి లక్ష్మీబాయి వేషధారణలో రాగా, ప్రవేశ ద్వారం నుండి ప్రాంగణం వరకు త్రివర్ణ పతాకాలు, పూలతోరణాలు అలరించాయి. ప్రధాన అతిథి నాయిని ప్రభాకర్ రెడ్డి, చైర్మన్ కె. చంద్రమౌళి జాతీయ జెండాను ఎగురవేయగా, "జైహింద్" నినాదాలు మార్మోగాయి. అనంతరం విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల త్యాగగాథలను నాటికల రూపంలో ప్రదర్శించారు. 'జవాన్‌గా నేను' పోటీలో విద్యార్థులు సైనిక దుస్తులతో దేశ సేవా సంకల్పాన్ని చూపి ప్రశంసలు అందుకున్నారు. చిన్నారులు దేశభక్తి గీతాలు పాడగా, పెద్దవారు కవితా వచనాలతో త్యాగ స్ఫూర్తిని స్మరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చరిత్ర ప్రదర్శన గదిలో సమరయోధుల జీవిత విశేషాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమం చివర్లో చైర్మన్ మాట్లాడుతూ "దేశభక్తి మన ఊపిరిలాంటిది, దాన్ని ఎప్పటికీ నిలుపుకోవాలి" అన్నారు.



## పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మహబూబాబాద్, విశాలభారతి:**
ముత్యాలమ్మ గూడెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం శుక్రవారం జాతీయోత్సాహంతో, సాంస్కృతిక వైభవంతో అంగరంగ వైభవంగా జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు ధారావత్ కోటీశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో ఉదయం 8 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పాఠశాల ప్రాంగణాన్ని పూలతో, త్రివర్ణ పతాకాలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా కోటీశ్వరి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకొని, విద్య ద్వారానే గిరిజన సమాజం అభివృద్ధి సాధించగలదని పిలుపునిచ్చారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, జానపద నృత్యాలు, గిరిజన సాంప్రదాయ నృత్యాలతో ఆకట్టుకోగా, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారుల ప్రదర్శనలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువ నాయకులు, తల్లిదండ్రులు, అంగన్వాడి సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు. చివరగా మిఠాయిలు పంపిణీ చేసి, జాతీయ గీతంతో వేడుకలు ముగిశాయి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.